ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన ఉండాలి

ఖమ్మం, ఫిబ్రవరి 11: ఇంటర్నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఆర్‌వో పద్మజ సూచించారు. సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా ఇంటర్నెట్ వినియోగంపై జిల్లా అధికారులు, సిబ్బందికి కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన వర్క్‌షాపులో ఆమె మాట్లాడారు. అనంతరం, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపైనా, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా ఆయా అధికారులకు ఎన్ఐసీ అధికారులైన డీఐవో రాంప్రసాద్ , డీఐఏ భిక్షు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

'మిస్ట్'కు బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు

బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వరరావు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 11: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలకు 'సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమి, టాస్క్ సంయుక్తంగా 2025 సంవత్సరానికి గాను బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చిందని ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ మంచి ప్లేస్‌మెంట్, ఎక్కువ మంది సిస్కో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేయించడం ద్వారా తమ కళాశాలకు బెస్ట్ ఫెర్ఫామెన్స్ అవార్డు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా తమ కళాశాలలో సీఎస్‌సీ విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న మేడా వెంకటేశ్వరరావుకు బెస్ట్ ఇన్స్ట్రక్టర్ అవార్డు కళాశాలకు బెస్ట్ ఫెర్ఫామెన్స్ అవార్డు రావడంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, డీన్ ఇంజినీర్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ప్లేస్‌మెంట్స్ సెల్ కోఆర్డినేటర్ టీ.రాఘవరాజు, వివిధ విభాగాల అధిపతులను, అధ్యాపకులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు అభినందించారు.

'సాహితీ' కళాశాల వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఐఈవో రవిబాబు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 11: ఖమ్మంలోని సాహితీ జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డీఐఈవో రవిబాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లో రాణించేలా ప్రావీణ్యం కల్పించాలని సూచించారు. లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కళాశాల చైర్మన్ నాగేశ్వరరావు, కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు

శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, హాజరైన అధికారులు

- హ్యాండ్‌బుక్‌పై ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి
- సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకే ప్రవర్తనా నియమావళి అమలు
- రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణలో కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 11: జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. 'గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు – 2025' అనే అంశంపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్ల నమోదు, నామినేషన్ల స్క్రూటిన్నీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాల నమోదు, వ్యాలిడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి అన్ని అంశాలపైనా ఆర్‌వోలు, ఏఆర్‌వోలు పూరిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపైనే ఉంటుందని అన్నారు. గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరోసారి నూతనంగా చదవాలని సూచించారు. మొత్తం తెలుసనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డీపీవో ఆశాలత, ఆర్డీవోలు నరసింహారావు, ఎల్.రాజేందర్, డీఎల్‌పీవో రాంబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీటెక్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో అధ్యాపకులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 11: జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రకటించిన బీటెక్ రెండో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమార్ తెలిపారు. త్రిబుల్‌ఈలో పెరికలపాటి ప్రకాశ్ 7.5, సూరోజు శ్రీకర్ 7.35, ఈసీఈలో బడిత శ్రీనివాస్ 9.15, వేముల రమ్య 8.8, ఎర్రా ధన్యశ్రీ 8.8, గోదా పూజిత 8.1, పీఎస్‌సీలో అచ్చే దుర్గదీక్షిత 9.1, రామడుగు జ్ఞానసమైక్య 9.1, గుంజి నవ్య 8.8, జెలిపల్లి శ్రీరామ్ 8.5, పేకు ఇసుబ్‌ఆలియా 8.5, పీఎస్‌ఎంలో అనుమోలు సంహిత 8.6, కందూరి లక్ష్మీప్రియ 8.5, లింగం చందన 8.5, బోగవల్లి లీలాసాయి 8.45, ఏఐడీఎస్‌లో కారుమూరి ప్రణయ్ 8.85, గువ్వల ఆమనిసత్య భాస్కరప్రియ 9.5, సిమ్మి రమ్య 8.35, మలకాపురం నవీన్‌కుమార్ 8.35 పాయింట్లతో ఫలితాలు సాధించారన్నారు. వీరిని రాజ్యసభ సభ్యుడు, హెట్రో అధినేత, సాయిస్ఫూర్తి చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర

లక్కినేని రఘును పరామర్శిస్తున్న సండ్ర

పెనుబల్లి, ఫిబ్రవరి 11: కల్లూరు మండలంలో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. అనారోగ్యం, గుండెపోటుతో మృతిచెందిన లస్కర్ జానీమియా, కార్యదర్శి జినుగు సీతారాములు, రిటైర్డు కండక్టర్ మోండ్రు కుటుంబరావు, రైస్‌మిల్ డ్రైవర్ గౌస్‌పాషా, కార్పెంటర్ బుజ్జన్న, కప్పలబంధం గ్రామానికి చెందిన కర్నాటి చిన్నరామిరెడ్డి గృహాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని రఘును సండ్ర పరామర్శించారు. సండ్ర వెంట మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, రాయి సూర్యనారాయణ, కొరకొప్పు ప్రసాద్, షేక్ కమ్లి, సయ్యద్‌అలీ, పెడకంటి రామకృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, కార్యకర్తలు ఉన్నారు.

సాగర్‌జలాలను నిరంతరాయంగా అందించాలి

బోనకల్లు, ఫిబ్రవరి 11: సాగర్ జలాలను పంటలకు నిరంతరాయంగా సరఫరా చేసి పంటలను కాపాడాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యుడు దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మధిర నియోజకవర్గంలో సాగర్‌జలాలపై ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. ప్రధానంగా యాసంగి సాగులో జిల్లాలోనే అత్యధికంగా బోనకల్లు మండలంలో మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో మొక్కజొన్న కంకి వేసే దశలో ఉందని, ఈ దశలో సాగునీరు సక్రమంగా అందకపోతే పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆళ్లపాడు, నారాయణపురం, పొలంపల్లి, డబ్బాలపల్లి, తూటికుంట్ల తదితర మైనర్ల కింద మొక్కజొన్న పంట వడబడి పోతుందన్నారు. రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే బోనకల్లు బ్రాంచ్ కెనాల్‌కు నీటిపారుదల శాఖ అధికారులు సాగర్‌నీటిని నిలిపివేస్తున్నారని, దీనివల్ల సాగర్‌నీరు విషయంపై రైతులలో భయాందోళన నెలకొందన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేశ్, నాయకులు ఏసుపోగు బాబు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సతీశ్

జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

పెనుబల్లి, ఫిబ్రవరి 11: ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా మారగాని వెంకట్‌గౌడ్, సెక్రటరీగా కనకరావు, ట్రెజరర్‌గా తిరుపతిరావు, వైస్‌ప్రెసిడెంట్‌గా మల్లెల సతీశ్ ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, ఖమ్మం నగర మేయర్ నీరజ, రాష్ట్ర, జిల్లా సలహాదారులు వేముల నర్సింహారావు, హరినాథ్, తిరుపతిరావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గోదా శ్రీనివాసరావు, మండల సెక్రటరీ చాట్ల వీరభద్రం, ట్రెజరర్ పెద్దప్రోలు వరప్రసాద్, సీనియర్ ఫొటోగ్రాఫర్స్ మల్లెల రాంబాబు, వత్సవాయి కనకచారి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

అవార్డు అందుకుంటున్న సాయికిరణ్

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11: జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో తిరుమలాయపాలెం విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. ఖమ్మం జిల్లా 'ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్' ఆధ్వర్యంలోని ఖమ్మం సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ లాలెంట్ టెస్ట్‌లో తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి సాయికిరణ్ ఇంగ్లిషు మీడియం కేటగిరిలో తృతీయ స్థానాన్ని, మండలంలోని తెట్టెలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి వి.నరేశ్ తెలుగు మీడియం కేటగిరిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు విద్యాశాఖాధికారి శైలజ లక్ష్మి నుంచి అవార్డులు అందుకున్నా రు. వారిని ఆయా పాఠశాలల హెచ్ఎంలు విజయకుమారి, శ్రీనివాసరావు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఏవీ నాగేశ్వరా వు, బాలచంద్రప్రసాద్, స్రవంతి, ఉమాదేవి అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకున్నయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వరకూటి దివ్య** W/o. వరకూటి రమేష్, **వయస్సు:**34సం॥లు, **వృత్తి:** కూలీ, నివాసం: ఇ.నెం. 4-55, రామానగరం, నాచారం, బేతుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నాను. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు వార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా రామానగరం గ్రామపంచాయితీ బేతుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా రామానగరం గ్రామములో బూరుగుమాలపల్లి ఏరియాలో వున్న నివేశన స్థలము : 128 చ॥గ॥ మరియు అందు అందు నిర్మించి యున్న ఇంటి నెం. 4-55, **డాక్యుమెంట్ నెం:** 2765/2024 నెంబరు గల ఏసిసి రేకులు ఇల్లు (365 SFT) కరెంటు సర్వీసు కనెక్షను నెంబరు : 84709-00804, మంచినీటి పంపు కనెక్షను, టాయిలెట్స్ యుక్తముగా వున్న ఆస్తికి హద్దులు : **తూర్పు:** గిప్పు పరిచిన వారి స్వాధీనంలో వున్న స్థలము, **పడమర:** గ్రామపంచాయితీ సిసి రోడ్డు నుండి ఈ ఆస్తి లోనికి రావడానికి గల దారి & వరకూటి మోహన్ రావు గారి ఇల్లు & స్థలము, **ఉత్తరము :** వరకూటి జ్ఞానయ్య గారి ఇల్లు, **దక్షిణము :** ముదుదుడ్ల చిన్న కృష్ణ గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ **ప్రముఖ రియల్** ఎస్టేట్స్ ఆఫీసు, ఖమ్మం నందు అనుభవం కలిగిన డ్రైవర్స్, కారు డ్రైవర్‌గా పని చేయుటకు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు : 9985953170, 9640231009
KMM

CHANGE OF NAME

★1. INAMPUDI VENKATASWAMY (Old Name), 2. R/o. H.No. Q.No. C-1, Police Quarters, Bhadrachalam Mandal, Khammam-507 111, Telangana, India, 3. New Name: INAMPUDI RAHUL VENKATA SWAMY.
NT-327486

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మిర్చి క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 11: మిర్చి క్వింటాకు రూ.25వేలు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా సుందరయ్యనగర్‌లో మిర్చి రైతులకు ఆదుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. బొంతు రాంబాబు మాట్లాడుతూ.. గత రెండు సీజన్‌ల్లో మిర్చి ధర పూర్తిస్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు. మిర్చి రైతుల ను ఆదుకోవాలన్నారు. బాణాల శ్రీనివాసరావు, బొంతు సమత, మాదినేని రజిని, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహాచారి, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, శ్రీనివాసరావు, పాసంగులపాటి చలపతిరావు, చిట్టోజు నాగేశ్వరరావు, శీలం వి.రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుచేయాలి: సీపీఎం

ఖమ్మం కమాన్‌బజార్, ఫిబ్రవరి 11: ఖమ్మం కేంద్రంగా మిర్చి బోర్డును ఏర్పాటుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి ధరల క్షీణత కారణంగా జిల్లాలోని మిర్చి రైతులు ఆందోళన చెందుతుందన్నారని అన్నారు. మిర్చి ధరలపై ఈ నెల 17న కలెక్టరెట్ ఎదుట ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక కూపన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ముదిగొండ, ఫిబ్రవరి 11: ఇసుక కావాల్సిన వారు కూపన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సునీత ఎల్జెబిత్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని గంధసిరి, పెద్దమండవ గ్రామ శివార్లలో ఉన్న మున్నేరు లోని ఇసుక రేవుల నుంచి ఇసుక తరలించటానికి కూపన్ల కోసం తమ కార్యాలయంలో రూ.1500 లతో డీడీ తీసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి కూపన్లు పరిశీలించి వే బిల్ ఇస్తారని అన్నారు.

లక్ష్యసాధనకు క్రమశిక్షణ కలిగి ఉండాలి

కొణిజర్ల, ఫిబ్రవరి 11: విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం అన్నారు. మంగళవారం మండలంలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో బహుజన అభ్యుదయ సేవాసమితి మండల అధ్యక్షుడు కొమ్ము భద్రయ్య అధ్యక్షతన బాలలు, మానవ హక్కులు– చట్టాలపై మంగళవారం సదస్సు నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదూరి మణి బాల్యవివాహాలు, బాలల హక్కులు, డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్ తదితర చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కృత్రిమ పరికరాల శిబిరం

వైరాటౌన్, ఫిబ్రవరి 11: ఈ నెల10 నుంచి 14వ తేదీ వరకు ఏఎల్‌ఐఎంసీవో నిపుణుల సహకారంతో కృత్రిమ పరికరాలు అందజేసేందుకు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13న వైరా నియోజకవర్గ పరిధిలో రైతు వేదికలో శిబిరం జరుగుతుందని, ఈ శిబిరాన్ని దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రైవేట్ కాలేజీల సత్తా

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 11: జాతీయస్థాయి ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో ఖమ్మం నగరంలోని తమ విద్యార్థులు సత్తా చాటారని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమానుల తెలిపారు. ఈ మేరకు వేర్వేరు ప్రకటనల్లో తమ విద్యార్థులు సాధించిన ర్యాంకులను వెల్లడించారు.

న్యూవిజన్..

న్యూవిజన్ విద్యార్థులతో చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాల్లో న్యూవిజన్ కళాశాల విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించినట్లు చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. అజ్మీరా రోషిక మణిదీప్ 99.89, ప్రణవ్ 99.87, రమాకౌషిక్ 99.64, అనన్య 99.62, కార్తీక్‌సాయి 99.50, షణ్ముక ప్రియ 99.27, మధురహాసిని చౌదరి 99.12, గుణదీప్ 99.11, బ్రహ్మాణి 99.03, జవహర్ 98.86, చంద్రసాయి కృష్ణ 98.67 పర్సంటైల్‌తో రాణించారు. తమ కళాశాల నుంచి 20 మంది విద్యార్థులు 99 పర్సంటైల్‌పైనా, మరికొందరు విద్యార్థులు ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్‌పైనా సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అభినందించారు.

శ్రీచైతన్య..

శ్రీచైతన్య విద్యార్థులతో డైరెక్టర్ శ్రీవిద్య

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు 10లోపు, 100 లోపు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించినట్లు శ్రీచైతన్య జూనియర్ కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. కుషాల్ 99.96, నిషాంత్ 99.85, జశ్వంత్‌రామ్ 99.53, ప్రణతి 99.44, జోష్నవ్‌కుమార్ 99.29, ఈశ్వర్‌గుప్తా 99.13, భరత్ 99.02, వెంకటేశ్వర్లు 98.58, మైశేషు 98.50, అను 98.49, స్మైలికరెడ్డి 98.39, సాయితేజ 98.32, వశిష్ట్ 98.15 పర్సంటైల్‌తో రాణించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాథుర్, డీన్స్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, గోపాలకృష్ణ అభినందించారు.

హార్వెస్ట్..

హార్వెస్ట్ విద్యార్థులతో కరస్పాండెంట్ రవిమారుత్

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు జిల్లా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు హార్వెస్ట్ కరస్పాండెంట్ రవిమారుత్ తెలిపారు. మొదటి విడత పరీక్షకు 223 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. సాయిచరణ్ 99.98 పర్సంటైల్, సిద్ధార్థ్ 99.89, నవనీత్ 99.63, గౌతమ్ 99.44, నాగయశ్వంత్ 99.05, జస్వంత్ 98.55, ప్రేమ్‌వర్ధన్ 98.05, శ్రీనినాథ్ 97.77 పర్సంటైల్‌తో రాణించినట్లు వివరించారు. 95 పర్సంటైల్‌కు పైగా 16 మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి అభినందించారు.

రెజొనెన్స్..

రెజొనెన్స్ విద్యార్థులతో డైరెక్టర్లు

జేఈఈ మెయిన్స్‌లో తమ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్‌తో రాణించినట్లు రెజొనెన్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. వరుణ్ 99.08, సుశాంత్ 98.29, హర్ష 98.85, భార్గవ్ 96.08, దాన్యదీప్ 95.60, తరుణ్‌రెడ్డి 93.86, దర్షినిశ్రీ 93.84, గాయత్రి 92.58, హర్షవర్ధన్ 90.63 పర్సంటైల్‌తో రాణించినట్లు వివరించారు. సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించామని అన్నారు. ప్రిన్సిపాళ్లు సతీష్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి..

కృష్ణవేణి విద్యార్థులతో అధ్యాపకులు

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు కృష్ణవేణి జూనియర్ కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. మణిచంద్రసాయి 99.67, ఉమ మహేశ్ 97.79, సుందర య్య 96.14, శ్రీమంత్ 95.76, మహేశ్‌బాబు 95.57, సాహిత్ 94.70, యశ్విత 93.37, సాయిసంజన 93.17, రోహిత్‌గని 92.94, వైష్ణవి 92.93, సీతారామకృష్ణ 91.70, లక్ష్మీచందు 91.42, దినేశ్ 90. 01, మహతేజ 90 పర్సంటైల్‌తో రాణించినట్లు వివరించారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, ఫిబ్రవరి 11: సత్తుపల్లి 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ పరిధిలోని సత్తుపల్లి టౌన్–1 ఫీడర్ పరిధిలో మెయింటనెన్స్ నిమిత్తం బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లిలోని వేంసూరు రోడ్డు, ఎన్టీఆర్‌నగర్, కృషిబైపాస్‌రోడ్డు, మిస్ట్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రూ.91 లక్షలకు ఐపీ దాఖలు

ఖమ